క్లుప్తంగా

పరామర్శ

రేగొండ: మండల కేంద్రానికి చెందిన బండి కోటేష్, గోగుల అమృతమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షుడు కొలేపాక భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, నాయకులు నరేష్, శ్రీకాంత్, విరాజ్, అంజిత్ ఉన్నారు.

రాజీనామా

కాటారం: కాటారం ట్రాక్టర్ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నాయిని శ్రీనివాస్ రాజీనామా చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారంలో గృహ నిర్మాణాలకు ఇసుక కొరత ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. విలాసాగర్ మానేరువాగు, లోకల్ వాగుల నుంచి ఇసుక సరఫరా చేయడం ఇబ్బందిగా మారిందన్నారు. అసోసియేషన్ ద్వారా సరైన సేవలు అందించలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కొరతకు ట్రాక్టర్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని శ్రీనివాస్ తెలిపారు.

నేడు లారీ అసోసియేషన్ ఎన్నికలు

భూపాలపల్లి అర్బన్: ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ భూపాలపల్లి నూతన కమిటీ ఎన్నికలు నేడు(ఆదివారం) నిర్వహించనున్నారు. లారీ అసోసియేషన్ కార్యాలయ ఆవరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. అధ్యక్ష పదవికి మేకల చంద్రయ్య, పులి వేణుగోపాల్, కంకణాల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పదివికి దోర్నాల రాజేందర్, బొంతల రాజు, జనగాం శ్రీనివాస్, అన్వర్, ఉపాధ్యక్ష, కోశాధికారికి ముగ్గురు, సహాయక కార్యదర్శులకు నలుగురు పోటీ చేస్తున్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని మండపాక గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ప్రయాణికుల బ్యాగులను సోదాలు చేశారు. ప్రయాణికులు వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానితులు తారస పడితే సమాచారం ఇవ్వాలని వాహనదారులను ఆదేశించారు.

హనుమాన్ చాలీసా పారాయణం

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని సీతారామాలయంలో హనుమాన్ మాలధారులు శనివారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కాగా, కటకం ఆద్విక్ రితేష్ ఏడేళ్ల బాలుడు చాలీసాను చూడకుండా పారాయణం ఒక్కడే పూర్తి చేసి పలువురిని ఆకర్శించాడు. తన మేధాశక్తికి ఆశ్చర్యపోయిన మాలధారులు, ఆలయ కమిటీ సభ్యులు బాలుడిని అభినందించారు.

కమిటీ ఎన్నిక



వెంకటాపురం(ఎం): మండలంలోని ఫర్టిలైజర్ షాపులకు చెందిన డీలర్లు శనివారం మండల కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా భాష బోయిన ఓదేలు, ప్రధాన కార్యదర్శిగా రామిడి కర్ణాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చీకూర్తి రమేష్, గౌరవ సభ్యులుగా అంచూరి రాజు, ఆడెపు మొగిలి, రెడ్డి వెంకటేష్, వెల్దండి శ్రీనివాస్, తండా నరేష్, రేపాల సత్యం ఎన్నికయ్యారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



వెంకటాపురం(ఎం): మండల కేంద్రానికి చెందిన దేశిని రాజు ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడు. దీంతో గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ నాయకులు రాజును పరామర్శించారు. రాజుకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ కోరారు. ఆయన వెంట సంఘ నాయకులు తిప్పని రవీందర్, నేరేళ్ల రమేష్, గాజర్ల భద్రయ్య, భిక్షపతి, సారంగపాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



వెంకటాపురం(కె): ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



ఏటూరునాగారంలో..

వెంకటాపురం(కె): ఓడ బలిజలు సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని ఓడ బలిజ సేవ సంఘం రాష్ట్ర నాయకుడు డర్రా దామోదర్ అన్నారు. ఓడ బలిజ సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని వీఆర్‌కేపురం గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివణి, కొప్పుల మల్లయ్య, పోతురాజు, సతీష్, నాగరాజు, సూర్యం, మహేష్ తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండల పరిధిలోని ఓడగూడెంలో శనివారం ఘనంగా ఓడ బలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడ బలిజ సేవా సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గార పోషాలు, నాయకులు అంగాల వీరన్న, ఆనెం సాంబశివరావు, రాందాస్ సత్యనారాయణ, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



పట్టుకున్న వాహనాలతో ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట: వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న పశువులను పస్రా పోలీసులు పట్టుకుని పది మందిని అదుపులోకి తీసుకున్నారు. పస్రా ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సిబ్బందితో శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 5 వాహనాల్లో ఒకటి మిని డీసీఎం, నాలుగు బొలెరో గూడ్స్ వాహనాలు అనుమానాస్పద స్థితిలో ములుగు వైపు వెళ్తుండగా వెంబడించి పట్టుకున్నారు. కాగా ఆ వాహనాల్లో 29 పశువులను బంధించబడి ఉండడంతో, వాహనాల్లో ఉన్న వ్యక్తులను ఎస్సై విచారించగా వారు ఆ పశువులను చర్ల నుంచి అక్రమ రవాణా చేస్తున్నామని ఒప్పుకోవడంతో నిందితులు ఎండి సాజిద్, ఎండి ఫిరోజ్, గుగులోత్ సోంలా, తిప్పనపల్లి నాని, లావుడ్య రామ్, బాణోత్ వెంకన్న, ఎండి ఈము, ఎండి షాదుల్లా, అన్నెం శివకృష్ణ, ఎండి గుఫ్రాన్, మూడ్ శ్రీనివాస్ లను పస్రా ఎస్సై అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పశువులను అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా ఇటువంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

‘తీన్మార్ మల్లన్నను గెలిపించాలి’



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్‌కుమార్, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బందు సాయిలుతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదన్నారు. పదేళ్ల కాలంలో ఆ పార్టీలు నిరుద్యోగాన్ని పెంచి పోషించాయన్నారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన పోరాడడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జైలుకు పంపించిందన్నారు. బందు సాయిలు మాట్లాడుతూ.. జిల్లా, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మల్లన్న గెలువాలన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, నాయకులు రాంనర్సింహారెడ్డి, పీసీసీ సభ్యులు మధు, దేవన్, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, నారాయణ, బుర్ర కొమురయ్య, క్యాతరాజు సాంబమూర్తి, పైడిపెల్లి రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఏఓ రామకృష్ణ

కాటారం: విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు దుకాణం నుంచి రైతులు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి గిరి రామకృష్ణ సూచించారు. విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం పలు గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. లూజుగా సంచుల్లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు. విత్తన కొనుగోలు సమయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీ బిడ్డకు అవకాశం ఇవ్వండి



ప్రచారం చేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థి ఆదివాసీ బిడ్డ సోడి వెంకటేశ్వర్లకు అవకాశం ఇవ్వాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేగ గణేష్, పూనెం సాయి, ప్రతాప్, చింత మోహన్ ఉన్నారు.

ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా

చిట్యాల: రాత్రి పగలు తేడా లేకుండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నాడని మండలంలోని నవాబుపేట గ్రామస్తులు వాపోయారు. గ్రామ శివారు చలివాగు నుంచి శనివారం ట్రాక్టర్‌లో ఇసుకను తోడేస్తుండగా గ్రామస్తులు పట్టుకుని 100 డయల్‌కు ఫోన్ చేశారు. దీంతో పోలీసులు వచ్చి ట్రాక్టర్‌లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పట్టుకుని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గతంలో కూడా అనేక మార్లు ఇలాగే అక్రమంగా తరలించగా అధికారులు వచ్చి రోడ్డుపై కందకాలు తీశారని అన్నారు. ఈ క్రమంలో రెండు రోజుల నుంచి కందకాన్ని పూడ్చి అక్రమంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇసుకను తరలిస్తున్నాడని తెలిపారు. అధికారుల అండదండలతోనే ఇలా ఇసుకను తరలిస్తున్నాడని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా పట్టుకున్న ట్రాక్టర్‌లపై విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి

శాయంపేట : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని డీఆర్‌డీఏ ఏపీడీ సుధీర్‌కుమార్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారంలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను సుందరీకరించాలని అన్నారు. ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, సీసీలు ఉన్నారు.

పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం

కాటారం: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంత్రి మల్లయ్య మనవడు తాళ్లపల్లి రాహుల్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు సరోజన చిరంజీవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఐదు మండలాల పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 70 మంది పాస్టర్ల కుటుంబ సభ్యులకు బైబిల్, గిఫ్టులు అందజేశారు. రాహుల్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. పాస్టర్లు బైబిల్ సందేశాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సంఘం జనరల్ సెక్రెటరి సన్నీ ఫ్రాన్సిస్, కాటారం డివిజన్ పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ డేవిడ్ మార్క్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఆదాము, సెక్రెటరీ జీవరత్నం, బన్సీలాల్, పాస్టర్ దానియేలు, సుందర్‌రావు, అబ్రహం, జక్కయ్య, కుటుంబ సభ్యులు మంత్రి విజయరాజు పాల్గొన్నారు.

‘ప్రశ్నించే గొంతుకనవుతా..’

భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో 51వ నంబర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మండలి సభలో ప్రశ్నించే గొంతుకనవుతానని ఇండిపెండెంట్ అభ్యర్థి గుగులోత్ సంతోష్ నాయక్ శనివారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులకు ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా కూలీలుగా మారుస్తున్నారన్నారు. తనకూ అవకాశం కల్పిస్తే మీ కోసం పోరాటం చేయడానికి ముందుంటానన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న రామారావు

మల్హర్: వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ రామారావు అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వ నింబంధనలు పాటిస్తూ తేమ శాతం 17కు మించకుండా సంబంధిత ఏఈఓతో ధ్రువీకరణ చేసుకున్న తర్వాత కొనుగోలు చేయడం జరుగుతుందని సూచించారు. తాడిచర్ల సహకార కార్యాలయంలో సబ్సిడీపై 200 జీలుగు బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావల్సిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలను కార్యాలయంలో సంద్రించాలని కోరారు.

నియామకం



ఎన్నికైన కమిటీ సభ్యులు

కాటారం: పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ, కోశాధికారి గుర్రం శ్యాంబాబు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా అనంతుల రమేశ్‌బాబు, ముఖ్య సలహాదారుడిగా ఎంఎల్‌ఎన్.మూర్తి, మండల అధ్యక్షుడిగా తాళ్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్, కోశాధికారిగా చిట్టూరి రవీందర్, ఉపాధ్యక్షులుగా కాగిత విఠల్, ప్రవీణ్‌కుమార్, కీసర విజయ, జాయింట్ సెక్రటరీలుగా చిన్నవీరయ్య, దారం నగేశ్, రమేశ్, సభ్యులుగా చంద్రకళ, ప్రేమలత, స్వప్న, బాపు, ప్రసాద్, సువర్ణ, భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. నూతన కమిటీని జిల్లా బాధ్యులు, పలువురు అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న సభ్యులు

కాళేశ్వరం: కాళేశ్వరం గ్రామానికి బతుకుదెరువుకోసం వచ్చి గోదావరి తీరంలో పూజ వస్తువులు అమ్ముకుంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన దుగ్నే లక్ష్మణ్(46) అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో కాళేశ్వరం బ్రాహ్మణ సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు రూ.6వేల ఆర్థికసాయం చేసి, నిత్యావసర సరుకులు అందించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామగుండం రాజేంద్రప్రసాద్, ఆరుట్ల వెంకటేశ్వరచార్యులు, మాడుగుల పవన్‌శర్మ, భాస్కరశర్మ, శ్రీనివాస శర్మ, నారాయణమూర్తి, రామమూర్తి, ముక్తేశ్వరశర్మ, లక్ష్మీనారాయణశర్మ, సతీష్‌శర్మ, మహేష్‌శర్మ, సత్యనారాయణశర్మ, విఠల్‌శర్మ, సాత్విక్,సాయి, భాస్కర్ ,పవన్, సుదర్శన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



వెంకటాపురం(ఎం): ప్రచారంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ములుగు: ప్రచారం నిర్వహిస్తున్న సుధీర్



ములుగు: ఆదర్శనగర్‌లో..

వెంకటాపురం(ఎం): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద్‌నాయక్, మల్క రమేష్, జనగాం రవీందర్, అంతటి రాము. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు: బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపిస్తే ఉద్యోగ, నిరుద్యోగులకు అండగా ఉంటాడని జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారం నిర్వహించారు. విద్యావ్యవస్థపై రాకేశ్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉందని అన్నారు. ప్రచారంలో వెంకటేష్, రాజునాయక్, చాంద్‌పాషా, విజయ్, నరేష్, అనిల్, వినీల్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాంసింగ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్‌నాయక్, పోరిక రాజ్‌కుమార్, అజ్మీర నితిన్, పవన్, హారిక, కిషోర్, దేవేందర్, భోజనాయక్, నిహారిక తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీఆర్‌కేపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలింపించాలని కోరుతూ.. శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్, పూనెం శ్రీదేవి, సతీష్, నాగేశ్వరెడ్డి, పోతురాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలి



మాట్లాడుతున్న గరికపాటి మోహన్‌రావు

ములుగు రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని, రాష్ట్రంలో నెరవేరని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్లకు పరిమితం చేసి గోదావరి ప్రవాహంలో ముంచిన ఘనత బీఆర్ఎస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఎమ్మెల్సీ ఎన్నికలో చిత్తుగా ఓడించాలని అన్నారు. ప్రజలు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడిన ప్రేమేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జ్ కుమ్మరి శంకర్, నరోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్త సురేందర్, స్వరూప, జిల్లా ప్రధానకార్యదర్శి నగరపు రమేష్, రవీంద్రచారి, నరేష్, భూక్య జవహర్‌లాల్, కృష్ణాకర్‌రావు, సాంబశివరెడ్డి, చల్లూరి మహేందర్, రామరాజు, శ్రీనివాస్, రాయంచు నాగరాజు, యాకూబ్ పాషా, రవిరెడ్డి, సురేష్, కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



మంగపేట: నగదు అందజేస్తున్న సభ్యులు



కన్నాయిగూడెంలో..

మంగపేట: మండలంలోని పొదుమూరులో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన ముగ్గురు బాధిత పిల్లలకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.25,000 నగదు 25 కేజీల బియ్యాన్ని శనివారం అందజేశారు. మండల కేంద్రం పరిధిలోని పొదుమూరుకు చెందిన ఎండి యాకూబ్ అనే ట్రాక్టర్ డ్రైవర్ రెండు నెలల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన మృతుడి భార్య రేష్మ సైతం మృతి చెందింది. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. దీంతో కోడెల నరేష్ పిల్లలకు తమ వంతు సాయం అందించి అండగా నిలువాలని దాతల సాయంతో ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి రాకేష్, సభ్యులు ముకుందం, నగేష్, మహేష్, సయ్యద్‌బాబా, వెంటకేశ్వర్లు, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లి ముత్తయ్య అన్నారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ముప్పనపల్లి సహాయ నిధి టీమ్ సభ్యులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. టీమ్ సభ్యుడు అభ్యు సతీష్ ఆధ్వర్యంలో రూ.17వేల నగదు అందజేశారు. తిప్పనపల్లి విజయ్, కిరణ్, వెంకటేష్, మహేష్, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఎన్పీడీసీఎల్ విద్యుత్ ఆర్టిజన్స్ అన్‌మ్యాడ్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. తెలంగాణ స్టేట్ యూనిటైడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి డివిజన్ ఇంజనీర్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. విద్యుత్ శాఖ కార్మికులు ఆర్టిజన్లు ఉద్యోగుల కన్వర్షన్ అన్‌మ్యాడ్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని కోరారు. జేఎల్ఎంలకు, రెగ్యులర్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి, గౌరవ అధ్యక్షుడు బంధుసాయిలు సీఐటీయూ జిల్లా సెక్రటరీ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రాజేందర్, సమ్మయ్య, రవీందర్, హరిచందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.